విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 311 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|


## న్యాయవాదులు కాని వారు అడ్వకేట్స్ మీట్ ప్రోగ్రాం లో పాల్గొనడానికి అనుమతించబడరు .

హాలులో యూనిఫామ్ (Coat) తప్పకుండ ధరించవలెను

Good morning to all the TS & AP Advocates??

You are requested to intimate your willingness (to my Personal WhatsApp number 8978845656) to attend the ADVOCATES MEET before 8 PM today ( 09.05.2025) which will be held on 11.05.2025 in Hyderabad so as to make necessary Arrangements.

Programme Organiser:
Eticala Veeraiah Prajapathi
& Team
Kindly ignore if you have already informed your willingness .



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com


# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 311 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-

# పాక్ కుదేల్

## పాక్ కు చెందిన 400 డ్రోన్లు ధ్వంసం..!



అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం


- ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు
- పాక్కు కోలుకోలేని నష్టం కలిగించాం
- పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం.
- పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు
- రక్షణ శాఖ ప్రతినిధులు కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడి.

**న్యూఢిల్లీ, మే 09 - ప్రజా స్వేచ్ఛ**

భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్

-మిగతా 3 లో









## రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ

- సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు
- ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారాలు

**న్యూఢిల్లీ, మే 09 - ప్రజా స్వేచ్ఛ**

పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు-

-మిగతా 3 లో

## నేడు గచ్చీబౌలి స్టేడియంలో అందాల పోటీలు

- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్న సుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

**హైదరాబాద్**

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి.

-మిగతా 3 లో








## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సీఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం

**హైదరాబాద్,**

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,

-మిగతా 3 లో



## యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సీఎం, డిప్యూటి సీఎంలు
- కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన

**న్యూఢిల్లీ/ మే 09 - ప్రజా స్వేచ్ఛ**

భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో

-మిగతా 3 లో

## దేశ రాజధాని ఢిల్లీలో అప్రమత్తం

మాక్ డ్రిల్,సైరన్ల నిర్వహణకు ఏర్పాట్లు

**న్యూఢిల్లీ**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఏదైనా అత్యవసర పరిస్థితులను తలెత్తితే వాటిని

-మిగతా 3 లో




## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం



- జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఖమ్మం, మే 09 - ప్రజా స్వేచ్ఛ**

ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని,

-మిగతా 3 లో





## అవసరమైతే నేను సరిహద్దుకు వెళతా

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,**

పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో

-మిగతా 3 లో




## ఐపీఎల్‌కు వారం రోజులు బ్రేక్..

త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటన..!

**న్యూఢిల్లీ/ మే 09 - ప్రజా స్వేచ్ఛ**

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం ఐపీఎల్ 18వ సీజన్‌పై పడింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్ధాంతరంగా ఆపేసిన బీసీసీఐ

-మిగతా 3 లో

# త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

-భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు
-గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా
-తోణ చర్యలకు సిఎస్‌లకు హోశాఖ లేఖ

**న్యూఢిల్లీ, మే 09 - ప్రజా స్వేచ్ఛ**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్




ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.

# పాకిస్తాన్ మరోసారి డ్రోన్ దాడులు..

-సమర్థవంతంగా తిప్పికొడుతున్న భారత బలగాలు

**న్యూఢిల్లీ మే 09 - ప్రజా స్వేచ్ఛ**
వరుసగా రెండో రోజు భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది. రాత్రి కాగానే పాక్ దుశ్చర్యకు పాల్పడుతోంది. భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సరిహద్దు వెంట పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతోంది. మరోసారి కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించిన పాకిస్తాన్.. తాజాగా జమ్మూ, సాంబా, పఠాన్ కోట్ సెక్టార్లలో డ్రోన్లతో దాడికి యత్నిస్తోంది. ఇక పాకిస్తాన్ డ్రోన్లను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయి. యురి సెక్టార్‌లో మరోసారి పాక్ సైన్యం కాల్పులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఎల్‌వోసీ



వెంబడి కాల్పులు, భారీ పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నట్లు సమాచారం. సరిహద్దుల వెంబడి సైరన్లు మోగించారు. జమ్మూ, అక్నూర్, జైసల్మేర్, అంబాలా, పంచుకులలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పలు ప్రాంతాల్లో బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు. తాను ఉన్న చోట నుండి అడపాదడపా పేలుళ్ల శబ్దాలు వినబడుతున్నాయి అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ పోస్టుతో పాటు చీకట్లో ఉన్న నగరానికి సంబంధించిన చిత్రాన్ని కూడా ఆయన పోస్ట్ చేశారు. ఇప్పుడు జమ్మూలో బ్లాక్‌అవుట్. నగరం అంతటా సైరన్‌లు వినబడుతున్నాయి అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్మూతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక విజ్ఞప్తి, దయచేసి వీధులకు దూరంగా ఉండండి, ఇంట్లో లేదా రాబోయే కొన్ని గంటలు మీరు హాయిగా ఉండగలిగే దగ్గరి ప్రదేశంలో ఉండండి. పుకార్లను నమ్మకండి, ఆధారాలు లేని లేదా ధృవీకరించని కథనాలను వ్యాప్తి చేయవద్దు అని ప్రజలకు సీఎం సూచించారు.

## శ్రీలంకలో హెలికాప్టర్ ప్రమాదం..

ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి




**కొలంబో మే 09 - ప్రజా స్వేచ్ఛ**
శ్రీలంకలో సైనిక హెలికాప్టర్ కూలింది . ఓ రిజర్వాయర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఆ ఘటనలో ఆరు మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మదురు ఓయా అనే సెంట్రల్ ప్రాంతంలో శ్రీలంక ఎయిర్ ఫోర్స్ దళానికి చెందిన బెల్ 212 హెలికాప్టర్ కూలినట్లు రక్షణశాఖ పేర్కొన్నది. ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్ బ్రిగేడ్ పాసింగ్ ఔట్ పరేడ్‌లో ప్రదర్శనకు వెళ్తున్న సమయంలో ఈ హెలికాప్టర్ కూలినట్లు అధికారులు పేర్కొన్నారు. మృతిచెందిన వారిలో ఇద్దరు ఎయిర్ ఫోర్స్, నలుగురు ప్రత్యేక దళ సైనికాధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనపై విచారణ చేపట్టేందుకు 9 మంది సభ్యులతో శ్రీలంక వైమానిక దళం ఓ ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది.

## భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు..

కీలక ప్రకటన చేసిన ఎయిరిండియా




**న్యూఢిల్లీ, మే 09 - ప్రజా స్వేచ్ఛ**
భారత్ - పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. సరిహద్దు ప్రాంతాలకు విమాన సర్వీసులు నిలిపివేసినట్లు తెలిపింది. మే 15వ తేదీ వరకు విమాన సర్వీసులు నిలిపివేసినట్లు ప్రకటించింది. జమ్ము, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, చండీగఢ్, భుజ్, జామ్ నగర్, రాజ్ కోట్‌కు విమాన సర్వీసులు రద్దు చేసినట్లు పేర్కొంది.మే 15వ తేదీ లోపు ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకున్న కస్టమర్లకు రీషెడ్యూలింగ్ ఛార్జీలపై ఒకసారి మినహాయింపు లేదా టికెట్ రద్దుకు పూర్తి నగదు వాపసు అందిస్తామని ఎయిరిండియా తెలిపింది. మరిన్ని వివరాలకు 011 - 69329333, 011 - 69329999 నంబర్లలో సంప్రదించాలని సూచించింది. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని 24 ఎయిర్‌పోర్టులను కేంద్రం మూసివేసింది. మే 14వ తేదీ వరకు ఎయిర్‌పోర్టులు మూసివేసి ఉంటాయని తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, లుథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, శ్రీనగర్, జమ్మూ, భిక్‌నేర్, లేహ్, పోర్‌బందర్, ఇతర నగరాల్లోని ఎయిర్‌పోర్టులను మే 10 తేదీ వరకు మూసివేస్తున్నామని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తొలుత ప్రకటించింది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ గడువును మే 14వ తేదీ వరకు పొడిగించింది.

## శాంతిని కోరుకోవడమంటే హానిని అంగీకరించినట్లా

పాక్‌తో ఉద్రిక్తతల వేళ నటి రష్మిక పోస్ట్

**హైదరాబాద్ మే 09 - ప్రజా స్వేచ్ఛ**



శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం ఆరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటు-న్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

## అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్ర హోంశాఖ లేఖ

**న్యూఢిల్లీ మే 09 - ప్రజా స్వేచ్ఛ**




భారత్ - పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్రం హోం శాఖ లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని లేఖలో పేర్కొంది. అయితే రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇక అవసరమైతే అత్యవసర అధికారులు ఉపయోగించుకోవాలని కేంద్ర హోం శాఖ వెల్లడించింది.అయితే భారత్‌లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్‌లను ఉపయోగిస్తుంది భారత సైన్యం. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్‌గా ఉండి పౌరుల భద్రతకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉండాలని సూచనలు చేసింది కేంద్రం.

## ఢిల్లీ ఎయిమ్స్ వైద్యుల సెలవులు రద్దు

**న్యూఢిల్లీ మే 09 - ప్రజా స్వేచ్ఛ**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు, సిబ్బంది, ఉద్యోగులకు సెలవులు రద్దు చేస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య కారణాలు మినహా.. ఏ ఒక్కరికి సెలవులు మంజూరు చేయకూడదని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే సెలవుల్లో ఉన్నవారి సెలవులను రద్దు చేస్తూ వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు సెలవుల రద్దు నిర్ణయం కొనసాగుతదని కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది.

## ఐపీఎల్ విజయవంతం అవుతుంది..

బీసీసీఐకి ఆ దమ్ముంది..!



**న్యూఢిల్లీ మే 09 - ప్రజా స్వేచ్ఛ**
ఐపీఎల్ 18వ సీజన్ వాయిదా పడడంతో టోర్నీ నిర్వహణ.. సాధ్యాసాధ్యాలపై అనుమానాలు నెలకొన్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ దుశ్చర్యల కారణంగా యుద్ధ వాతావరణంలో ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లు ఆడిస్తారా? అనేది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మాత్రం లీగ్ విజయవంతం అవుతుందని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాడు. ఐపీఎల్‌ను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీసీసీఐ నిర్వహిస్తుందని దాదా వెల్లడించాడు.'ఐపీఎల్‌ను వారం రోజులు వాయిదా వేశారనే వార్త తెలిసింది. అయితే.. ప్రతిష్ఠాత్మకమైన ఈ లీగ్‌ను బీసీసీఐ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహిస్తుందనే నమ్మకం నాకుంది. ఎందుకంటే.. భారత బోర్డుకు ఆ సామర్థ్యం ఉంది. కోవిడ్ సమయంలో యావత్ ప్రపంచం ఆందోళనతో ఉంది. అలాంటి రోజుల్లోనే బీసీసీఐ ఐపీఎల్‌ను పూర్తి చేసిందిఇప్పుడు దాయాది కారణంగా నెలకొన్న ఉద్రిక్తతలు కూడా అలాంటివే. కానీ, భారత ప్రభుత్వం సూచచనల మేరకు బీసీసీఐ లీగ్‌పై నిర్ణయం తీసుకుంటుంది. మన దేశ సైనికులు మనకు ఎంతో గర్వకారణం. యుద్ధం వచ్చినా రాకున్నా వాళ్లు రాత్రింబవళ్లు దేశాన్ని కాపాడుతుంటారు. అందుకే మనమంతా ప్రశాంతంగా ఉండగలుగుతున్నాం' అని గంగూలీ వెల్లడించాడు.

# పాక్ కుదేల్

(మొదటి తరువాయి)

మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యోమికా సింగ్ తెలిపారు. ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

# రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ

(మొదటి తరువాయి)

తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో -టె-రిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు- ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టె-రిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. -టె-రిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ఠ పురస్కారాలను అందుకొన్నారు.

# నేడు గచ్చీబౌలి స్టేడియంలో అందాల పోటీలు

(మొదటి తరువాయి)

ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

(మొదటి తరువాయి)

స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ- సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ చేస్తాం.

# అవసరమైతే నేను సరిహద్దుకు వెళతా

(మొదటి తరువాయి)

పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫేల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫేల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

# ఢిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

(మొదటి తరువాయి)

డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు.

# యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

(మొదటి తరువాయి)

విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏ-కై-క సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రపభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

# దేశరాజధాని ఢిల్లీలో అప్రమత్తం

(మొదటి తరువాయి)

ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాల్లో రాత్రి కరెంటు కట్, స్కూళ్ల మూత, ఉద్యోగులకు సెలవులు రద్దు వంటి చర్యలు తీసుకుం టున్నారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం, కంట్రోల్ రూమ్‌లు, అనేక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్ల ఏర్పాటు-, మాక్ డ్రిల్స్ నిర్వహించడంలో దేశ రాజధాని నిమగ్నమైంది. రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు- కీలక స్థావరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీగా ఉండే మార్కెట్లు-, రైల్వే స్టేషన్లు, మాల్స్, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘాను పెంచారు. ఎటు-వంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు వీలుగా 11 జిల్లాలను సంసిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు- నగర వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు వీలుగా సైరన్లను ఏర్పాటు చేసే పనిలో పడ్డారు. సైరన్లను అమర్చుతున్నాం. ఎత్తైన భవనాలపై ఏర్పాటు- చేసి, వీటి పనితీరును పరిశీలిస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని ప్రదేశాల్లో ఏర్పాటు- చేయనున్నాం. 11 జిల్లాల పరిధిలో ఇప్పటివరకు 10 సైరన్లు ఏర్పాటు- చేశాం. కొన్ని సైరన్ శబ్దాలు రెండు కి.మీలు, కొన్ని నాలుగు, మరికొన్ని 16 కి.మీ పరిధి వరకు వినిపిస్తాయని దిల్లీ రెవెన్యూ అధికారులు వెల్లడించారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని, ఇవి శబ్దం చేసినప్పుడు ఎలా స్పందించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

# ఐపీఎల్‌కు వారం రోజులు బ్రేక్..

(మొదటి తరువాయి)

మెగా టోర్నీని నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే.. శుక్రవారం మధ్యాహ్నం మరో ప్రకటనలో వారం రోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లకు బ్రేక్ ఇస్తున్నట్టు బీసీసీఐ వివరించింది. అనంతరం పరిస్థితులను బట్టి.. ప్రభుత్వ ఆదేశాలను బట్టి లీగ్ కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించాడు.ధర్మశాలలో పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను రద్దు చేసిన బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసింది. అప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనకుంటే ఫ్రాంఛైజీ యజమానులతో మాట్లాడి టోర్నీ నిర్వహణపై ఓ నిర్ణయానికి రానుంది బీసీసీఐ. ప్రస్తుతానికైతే ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం రోజులకు వాయిదా వేశాం. బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్, ఐపీఎల్ జట్ల యజమానులతో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నాం.ఆ తర్వాత మిగతా 16 మ్యాచ్‌ల షెడ్యూల్‌పై త్వరలోనే ప్రకటన వెలువరిస్తాం. ఫ్రాంఛైజీ యజమానులు, బ్రాడ్‌కాస్టింగ్, స్పాన్సర్‌షిప్ సంస్థలతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం. మాకు భారత సైన్యంపై పూర్తి విశ్వాసం ఉంది. అయితే.. అందరి భద్రతను దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ మ్యాచ్‌లను వారానికి వాయిదా వేశాం అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.

# కొత్తపల్లి నాగేంద్రబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# డౌట్ వస్తే కాల్చి పారేయండి

**– ఆర్మీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన కేంద్రం..**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్ మే 09 - ప్రజా స్వేచ్ఛ**
ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్,పాకిస్తాన్ బార్డర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దులోని భారత పౌరులను లక్ష్యంగా చేసుకుని పాక్ కాల్పులు జరుపుతోంది. మే 7న అర్థరాత్రి పాక్ జరిపిన కాల్పుల్లో 13 మంది పౌరులు చనిపోయారు. మే 8న అమృత్ సర్ ను టార్గెట్ చేసిన పాక్ .. మిసైల్ తో దాడి చేసేందుకు ప్రయత్నించింది. అమృత్ సర్ పరిసర ప్రాంతాల్లో మిసైల్ శకలాలు లభ్యమయ్యాయి. దీంతో కేంద్రం అలర్ట్ అయ్యింది. సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. అటు పాకిస్థాన్ బార్డర్ లోని రాజస్తాన్, పంజాబ్ బార్డర్ లను మూసివేశారు. రాజస్థాన్,పంజాబ్ లలో బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు.సరిహద్దులో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే కాల్చివేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. పాకిస్తాన్‌తో 1,037 కి.మీ సరిహద్దును పంచుకునే రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నామని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి కాల్పులు జరపాలని ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారు. జోధ్‌పూర్, కిషన్‌గఢ్ , బికనీర్ విమానాశ్రయాల నుంచి విమానాల రాకపోకలను మే 9 వరకు నిలిపివేశారు. సుఖోయ్-30 ఎంకెఐ జెట్‌లు గంగానగర్ నుంచి రాన్ ఆఫ్ కచ్ వరకు వైమానిక గస్తీ నిర్వహిస్తున్నాయి. బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్ , బార్మర్ జిల్లాల్లోని పాఠశాలలు మూసివేయబడ్డాయి, పరీక్షలు వాయిదా వేయబడ్డాయి. పోలీసులు ,రైల్వే సిబ్బంది సెలవులు రద్దు చేశారు. పంజాబ్‌లో, అన్ని పోలీసు సిబ్బంది సెలవులను రద్దు చేశారు. బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేశారు.

# ఎస్-400.. పాక్ మిస్సైళ్లకు అడ్డుగా భారత 'సుదర్శన చక్రం'...

## ఎస్-400 పనితీరు మీద హర్షం వ్యక్తం చేసిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు

**-పాక్ దాడులను ఎస్-400తో నిలువరించిన భారత్**
**-మధ్యలోనే పాక్ క్షిపణులను అడ్డుకుని పేల్చివేసిన ఎస్-400**
**-ఎస్-400... రష్యా తయారీ ఆయుధ వ్యవస్థ**



**హైదరాబాద్ మే 09 - ప్రజా స్వేచ్ఛ**
మరోమారు తన దుందుడుకు వైఖరిని ప్రదర్శించగా, భారత వాయుసేన (ఐఏఎఫ్) సమర్థవంతంగా తిప్పికొట్టింది. గత రాత్రి పాకిస్థాన్ సైనిక దళాలు ఉద్రిక్తతలను పెంచేందుకు చేసిన ప్రయత్నాలను భారత వాయుసేన రష్యా నిర్మిత అత్యాధునిక ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ (సుదర్శన చక్ర)తో విఫలం చేసింది.

భారత్ రంగంలోకి దించిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థను ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన భూమి నుంచి గాల్లోకి ప్రయోగించే (సర్ఫేస్-టు-ఎయిర్ మిస్సైల్ - SAM) వ్యవస్థల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఈ వ్యవస్థ తన అపారమైన దూరశ్రేణి సామర్థ్యాల కారణంగా నాటో సభ్య దేశాలకు కూడా ప్రధాన సవాలుగా మారింది. భారత్ తమకు చిరకాల మిత్రదేశం కావడంతో రష్యా వీటిని సరఫరా చేసింది.

**ఎస్-400 వ్యవస్థ ప్రత్యేకతలు**

ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత ఆధునిక దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందింది. ఈ వ్యవస్థలో ప్రధానంగా మూడు భాగాలు ఉంటాయి: క్షిపణి ప్రయోగ వాహనాలు, శక్తివంతమైన రాడార్, ఒక కమాండ్ సెంటర్. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులు, వేగంగా దూసుకొచ్చే మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను కూడా ఛేదించగలదు. దాదాపు అన్ని రకాల ఆధునిక యుద్ధ విమానాలను ఇది ఎదుర్కోగలదు.

**ముఖ్యమైన విభాగాలు, సామర్థ్యాలు**

ఈ వ్యవస్థ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సమన్వయం చేయబడిన అనేక అధునాతన రాడార్లు మరియు క్షిపణి ప్రయోగ వాహకాలను కలిగి ఉంటుంది. దీని మల్టీఫంక్షన్ రాడార్ వ్యవస్థలో 92ఎన్2ఈ గ్రేవ్ స్టోన్ ట్రాకింగ్ రాడార్ మరియు 96ఎల్6 చీజ్ బోర్డ్ అక్విజిషన్ రాడార్ ముఖ్యమైనవి. ఇవి 360-డిగ్రీల నిఘాను అందిస్తూ, 600 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా గుర్తించగలవు. ఎస్-400 ఏకకాలంలో 300 వరకు లక్ష్యాలను ట్రాక్ చేయగలదు మరియు ఒకేసారి 36 ముప్పులను ఛేదించగలదు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఎస్-400 వ్యవస్థ అంచెలంచెలుగా రక్షణ కల్పించడానికి నాలుగు రకాల క్షిపణులను ఉపయోగిస్తుంది.

40ఎన్6: 400 కిలోమీటర్ల పరిధితో సుదూర లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణి.

48ఎన్6: 250 కిలోమీటర్ల వరకు ప్రభావవంతమైన మధ్యశ్రేణి క్షిపణి.

9ఎం96ఈ మరియు 9ఎం96ఈ2: 40 నుంచి 120 కిలోమీటర్ల పరిధితో, వేగంగా కదిలే యుద్ధ విమానాలు మరియు కచ్చితత్వంతో కూడిన ఆయుధాలను నాశనం చేయగల స్వల్ప నుండి మధ్యశ్రేణి క్షిపణులు. ఈ క్షిపణులు గంటకు సుమారు 17,000 కిలోమీటర్ల వేగంతో (మాక్ 14) ప్రయాణించే లక్ష్యాలను, అలాగే 10 మీటర్ల నుంచి 30 కిలోమీటర్ల ఎత్తులో, అంతరిక్షపు అంచున ఉన్న బాలిస్టిక్ క్షిపణులను కూడా నిరోధించగలవు.

**కార్యాచరణ సౌలభ్యం, వ్యూహాత్మక ప్రాముఖ్యత**

ఎస్-400 వ్యవస్థ అత్యంత సరళమైనది కావడంతో దీన్ని ఎక్కడైనా వేగంగా మోహరించవచ్చు. ప్రయాణంలో ఉన్నప్పుడు ఐదు నిమిషాల్లో మరియు స్టాండ్‌బై నుంచి 35 సెకన్లలో కార్యాచరణకు సిద్ధమవుతుంది. దీని లాంచర్ వాహనాలు భారీ ట్రైలర్లపై అమర్చబడి, రోడ్లపై గంటకు 60 కిమీ మరియు ఆఫ్-రోడ్‌లో గంటకు 25 కిమీ వేగంతో ప్రయాణించగలవు.

# విగ్రహ ప్రాణప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మే 9 - ప్రజా స్వేచ్ఛ**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ హరిహరసుతాన్ అయ్యప్ప స్వామి ఆలయం మరియు విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవానికి శ్రీ ధర్మ శాస్త్ర సేవ సమితి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి. లక్ష్మ రెడ్డి, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, ప్రధాన కార్యదర్శి సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్ రెడ్డి మరియు కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వనపర్తి,మే 09 - మే 09 - ప్రజా స్వేచ్ఛ**
వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి శుక్రవారం పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు.పట్టణంలోని ఆర్జీ గార్డెన్స్ లో నిర్వహించిన మొగిలి వెంకటేశ్వర్లు కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన రంగదాస్ కుమార్ వివాహానికి,సంఘం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చీర్ల పద్మ కీర్తిశేషులు పరుశురాములు కుమారుడి వివాహానికి,వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామానికి చెందిన బాలస్వామి కుమారుడు సాయిచంద్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఇంటిపై పోలీసుల దాడి అప్రజాస్వామికం



**కల్వకుర్తి, మే 09 - మే 09 - ప్రజా స్వేచ్ఛ**
సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్రప్రదేశ్ లో పోలీసులు దాడి చేయడం అప్రజాస్వామిక చర్యని జర్నలిస్టులు ఆక్షేపించారు. దాడికి నిరసనగా శుక్రవారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పోలీసుల వ్యవహార శైలి ని తప్పు పట్టారు. ఈ దాడులు పత్రికా స్వేచ్ఛపై దాడిని ఖండిస్తూ పోలీసుల తీరు విచారకరమన్నారు. ప్రభుత్వ లోపాలను, అవినీతి చర్యలను ఎత్తిచూపుతూ వార్తలు ప్రచురిస్తే కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తూ పోలీసుల ద్వారా ఇలాంటి దుశ్చర్యకు తెగబడటం సరికాదన్నారు. ఆర్డిఓ శ్రీను నాయక్ ఏపీ పోలీసుల తీరును నిరసిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీధర్, రవి, నాగేష్, సమద్, ప్రసాద్, రాజు, సిరాజ్, జాహిద్, బాలు, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ఘనపూర్ మే 09 - మే 09 - ప్రజా స్వేచ్ఛ**
ఖిల్లా ఘనపూర్ మండలం లో, జరిగిన అజయ్ కుమార్ & నవ్య శ్రీ,వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిల్లా ఘనపూర్ మండలం, మానాజిపేట్ లో జరిగిన కురుమయ్య & ఉమ ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట,మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ళ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ సౌమ్య నాయక్,బాల్ రెడ్డి, బుచ్చి బాబు గౌడ్,ప్రతాప్,కేశవ రెడ్డి మాజీ ఎంపిటిసి నాగయ్య,సుకన్న,శివ కుమార్,ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంట ఇన్‌చార్జీ టీపీవోగా అంకం శ్రీధర్ బాధ్యతలు

**మేడ్చల్ జిల్లా మే 09 - ప్రజా స్వేచ్ఛ**
తూంకుంట మున్సపిల్ ఇన్‌చార్జీ టీపీవోగా అంకం శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇన్‌చార్జీ టీపీవోగా పని చేస్తున్న కృష్ణవేణి బదిలీపై వెళ్లడంతో దేవరకొండ టీపీవో విధులు నిర్వహిస్తున ఏ.శ్రీధర్‌ను ఆ స్థానంలో ఇన్‌చార్జీ టీపీవోగా నియమించారు. దీంతో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ అభివృద్ధికి పట్టణ ప్రజలు కృషి చేయాలని పై అధికారుల సూచనలు తోటి అధికారులతో కలసి కట్టుగా మున్సిపల్‌లో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధకి కృషి చేస్తానని అన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**–దుబ్బాక ఎస్సై వి. గంగరాజు హెచ్చరించారు**



దుబ్బాక – మే 09 – ప్రజా స్వేచ్ఛ
మైనర్ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు, ప్రతి ద్విచక్ర వాహన నడిపితే వ్యక్తి హెల్మెట్ తప్పనిసరిగా వాడుకోవాలని దుబ్బాక ఎస్సై వడ్ల. గంగరాజు అన్నారు. దుబ్బాక పట్టణంలోని స్థానిక బజాజ్ వాహన షోరూం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన క్వాలిటీ బేకరీని ఆయన ప్రారంభించి మాట్లాడారు... ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ను వాడుకోవాలని సూచించారు. నేటి కాలంలో రోడ్డు ప్రమాదాలు అనేకంగా జరుగుతున్నది అందరికీ తెలిసింది అని అందుకోసం ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలు కాపాడుకునేందుకు హెల్మెట్ ను వాడాలన్నారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండని మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే డ్రైవింగ్ చేసిన మైనర్ పై వాహనం ఇచ్చిన తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా భద్రతను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బిక్షపతి, దుబ్బాక మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల దేవేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య ప్రధానోపాధ్యాయులు జమ్మిరుద్దీన్




దుబ్బాక – మే 09 – ప్రజా స్వేచ్ఛ
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యత మైన విద్య ఉంటుందని, అంతేకాకుండా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడం జరుగుతుందని దుబ్బాక కెసిఆర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమీరుద్దీన్ అన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతోపాటు భోజనం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి తల్లి తండ్రి వేలకు వేలు ప్రైవేటు పాఠశాలకు ఫీజులు కట్టకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్. ఉచితంగా పాఠ్యపుస్తకాలను. నోట్ బుక్స్ ను అందించడం జరుగుతుందని అంతేకాకుండా డిజిటల్ బోధన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ లక్ష్మారెడ్డి, వెంకటేశం, ప్రభాకర్,నరసింహారావు, కృష్ణ, కాంత్, కుమారస్వామి, రవీందర్ రెడ్డి, అవినాష్, రామకృష్ణ,రాజు, మేరాజ్ బేగం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలి

**–టీవీవీపి కమిషనర్ కు వినతి**



దుబ్బాక – మే 09 – ప్రజా స్వేచ్ఛ
దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే జీతాలు మంజూరు చేయాలని టివివిపి కమిషనర్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆస్పత్రులలో ఔట్సోర్సింగ్ గా పనిచేస్తున్న తమకు గత మూడు నెలల నుండి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నట్టు వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వెంటనే వేతనాలను విడుదల చేయాలని వారు కోరారు. అంతేకాకుండా మార్చ్ 31 వరకు మా రెన్యువల్ అయిపోయిందని పట్టి రెన్యువల్ను కొనసాగించాలని కోరారు. ఇప్పటికైనా మాపై దృష్టి సాధించి వేతనాలను ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వ్యభిచార గృహంపై దాడి చేసి గుట్టు రట్టు చేసిన పోలీసు యంత్రాంగం.

నేరేడుచర్ల మే 09 – ప్రజా స్వేచ్ఛ
నేరేడుచర్ల పట్టణంలోని విద్యానగర్ లో వ్యభిచార గృహంపై దాడి చేసి గృహాన్ని నడుపుతున్న మహిళను బాధితురాలని మరియు విటుడిని పట్టుబడి చేసి గుట్టు రట్టు చేసిన నేరేడుచర్ల పోలీస్ యంత్రాంగం. వారి వద్ద నుండి మోటార్ సైకిల్ 600 రూపాయల నగదు కండోమ్ ప్యాకెట్లు మరియు సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడుచర్ల మండల ఎస్సై రవీంద్ర నాయక్ శుక్రవారం తెలిపారు.

# విద్యాపరంగా జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలి.

**–ఉల్లాస్ కార్యక్రమం జిల్లాలో పగడ్బందీగా అమలు చేయాలి.**
**–బడి బాటలో విద్యార్థులందరూ నమోదు కావాలి**



మెదక్ జిల్లా–మే 09 – ప్రజా స్వేచ్ఛ
విద్యాపరంగా జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎంఈఓ లను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా ప్రమాణాలు కార్పొరేట్ దీటుగా మెరుగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిన నేపథ్యంలో వాటికి అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ జిల్లా పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించినందుకు మండల విద్యాధికారులను ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు ఇదే స్ఫూర్తితో రాబోయే బడిబాటలో అందరు విద్యార్థులను నమోదు చేసి ఏ ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా చూడాలన్నారు గ్రామంలోని ప్రతి ఒక ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు 15 సంవత్సరాలు నిండిన నిరక్షరాశ్యులను గుర్తించి వారికి "ఉల్లాస్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని స్వయం సహాయక బృందాల సహకారంతో అక్షరాస్యులుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టాలన్నారు .చదవడం రాయడం వచ్చిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ మరియు ఓపెన్ ఇంటర్లో నమోదు చేయాలన్నారు 100% విద్యార్థులను నమోదు చేసి రాబోయే విద్యా సంవత్సరంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు విద్యా పరంగా జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో ఉంచాలన్నారు పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ తప్పనిసరిగా జూనియర్ కళాశాలలో నమోదు చేసుకునే విధంగా వారికి క్యారియర్ గైడెన్స్ కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులకు మన బడిలో ఉన్న వసతులు అన్నింటిని చూపించి వాటి గురించి వివరించి తప్పనిసరిగా విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో హాజరైన అంగన్వాడి సూపర్వైజర్ లందరికీ పదవ తరగతి పూర్తయిన బాలికలందరూ తప్పనిసరిగా పై చదువులు చదువుకునే విధంగా చూడాలని ఎట్టి పరిస్థితుల్లో బాల్యవివాహాలు జరగకుండా చూసే బాధ్యత అంగన్వాడీ సిబ్బంది దేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ , జిల్లా సంక్షేమ అధికారిని, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్, వయోజన విద్యాధికారి,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏ యస్ ఓ నవీన్ సేర్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మరణించిన పోలీసు వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని అండగా ఉంటాం.

**–రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్...**



కామారెడ్డి జిల్లా పాల్వంచ –మే 09 – ప్రజా స్వేచ్ఛ
పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, హింసా మార్గాన్ని విడనాడాలని అన్నారు. మరణించిన శ్రీధర్ కుటుంబానికి 2.17 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందజేయ బడుతుందని తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తో పాటు 300 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు. పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ గ్రేహ్యాండ్ కమాండర్ ఆపరేషన్ రాఘవెందర్ రెడ్డి, ఓస్డ్ దయానంద్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ శంకరయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పోలీసు, రెవిన్యూ, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ




హయత్ నగర్ మే 09 – ప్రజా స్వేచ్ఛ
కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ అసోసియేన్ల జాయింట్ పార్లమెంటరీ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపులో భాగంగా ఈరోజు హయత్ నగర్ ఆటో స్టాండ్ వద్ద మే 20 సమ్మె పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కే రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 20న సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో నాలుగు లేబర్ కోడులతో పార్లమెంటులో చట్టం చేసింది ఈ లేబర్ కోడులు అమల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించింది ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గం 8 గంటల పనిని ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ ఉద్యోగ భద్రత కనీస వేతనాలు యూనియన్ పెట్టుకునే హక్కుని కోల్పోతుందని కావున ఈ హక్కుల కొరకు రేపు 20న జరిగే సమ్మెను జయప్రదం ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు కడారి రాములు యూనియన్ నాయకులు నక్క అశోక్ ఓరుగంటి రాజు జగన్మోహన్ కిన్నెర కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు కరెంటుకు అంతరాయం

**– ప్రజలు సహకరించాలి**



దుబ్బాక – మే 09 – ప్రజా స్వేచ్ఛ
దుబ్బాక మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో నేడు 10న విద్యుత్ అంతరాయం జరుగుతుందని డి ఈ, గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హబ్సీపూర్ 132/33 కె.వి సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ వరకు కారణంగా దుబ్బాక పట్టణంతోపాటు అక్బర్పేట భూంపల్లి మండలంలోని పోతరెడ్డి పేట, నగరం, చిట్టాపూర్, ఎనగుర్తి, బొప్పాపూర్, కూడావెల్లి, చిన్న నిజాంపేట్, రామేశ్వరం పల్లి, తాళ్లపల్లి, చౌదర్పల్లి తో పాటు మిరుదొడ్డి మండలం ధర్మారం, కొండాపూర్, అందే, కాసులబాద్, గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం అయితుందని తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

## సీబీఐ బ్యాంక్ మేనేజర్గా మాధురి బాధ్యతలు

మేడ్చల్ జిల్లా మే 09 – ప్రజా స్వేచ్ఛ సెంట్రల్ బ్యాంక్ ఇండియా అలియాబాద్ బ్రాంచ్ మేనేజర్గా శుక్రవారం మాధురి బాధ్యతలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు శ్రీహరి, తంటం శ్రవణ్కుమార్, మల్లేశ్యాదవ్, వెంకటేశ్, జగదీశ్గౌడ్, అశోక్లు ఆత్మీయ సన్మానం చేశారు.క్రాప్లోన్, రాజీవ్ యువ వికాసం, పర్సనల్, హౌసింగ్ లోన్ సదుపాయం కల్పించడంతో పాటు ప్రజలందరికి సకాలంలో రుణాలు మంజూరి ఇవ్వాలని కోరారు.

# ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంది



**-త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు**

**-టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ**

**మే 09 - ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్ ప్రతినిధి**

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.విరాహత్ అలీ,కే.రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని,అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్,రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని,ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు.గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని,గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు,సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ,వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని,అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని,వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు.టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే.శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్,రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు,రాష్ట్ర నాయకులు మాతంగి దాస్,హెచ్.యూజే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరంలాంటిది ఎమ్మెల్యే కుంభం

**మే 09 - ప్రజా స్వేచ్ఛ 09 వలిగొండ**

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరం లాంటిదని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి.షాది ముబారక్.చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని ఈ సందర్భంగా మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చెక్కులను పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పేదవారికి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్. ఎంతో ఆసరగా నిలుస్తుందన్నారు 67 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులతో మొత్తం67.07.772లను పంపిణీ చేశామని తెలిపారు అదేవిధంగా 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.9.67.500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు కాంగ్రెస్ పేదల



ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ,రైతుభరోసా, రైతుబీమా,పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ బద్దం సంజీవరెడ్డి బాతరాజు బాలనరసింహ చిలుగూరి సత్తిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మామిడి సత్తిరెడ్డి బత్తిని లింగయ్య సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి కొండూరు భాస్కర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ కుమార్ ఎండి సయ్యద్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వీర జవాన్ కు ఘన నివాళులు







**మే 09 - ప్రజా స్వేచ్ఛ ఘట్కేసర్ మే 09**

మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ అంబేద్కర్ నగర్ కు చెందిన సిఆర్ పి ఎఫ్ ఏ ఆర్ జవాన్ తిక్క సందీప్ 28 ఛత్తీస్ ఘడ్ నక్సలైట్లు పేల్చిన ల్యాండ్ మైన్ కాల్పుల్లో గురువారం ఉదయం వీర మరణం పొందిన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఐటి,పరిశ్రమ,వాణిజ్యం,శాసనసభ వ్యవహారాల మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాచకొండ సీపీ సుదీర్ బాబు ఏసీపీ చక్రపాని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలసి సి ఆర్ పి ఎఫ్ ఏ ఆర్ జవాన్ తిక్క సందీప్ నివాసంలో భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు జవాన్ మృతదేహం తన నివాసం నుండి ఘట్కేసర్ మూఢ వీధుల గుండా పరిసర ప్రాంతంలో అంతిమయాత్ర సాగింది జవాన్ అంతిమ యాత్రలో ఘట్కేసర్ ప్రజలే కాకుండా అధికారులు కూడా పాల్గున్నారు ప్రభుత్వ లాంఛనాలతో అంతక్రియలు నిర్వహించారు పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు జవాన్ కుటుంబంనికి కోటి రూపాయలు భార్య కు ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చింది ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్ ఘట్కేసర్ పోలీస్ సిబంది తదితరులు పాల్గొన్నారు.


# ఘనపూర్ మండల కేంద్రంలో వివాహది శుభకార్యములో పాల్గొన్న టి.సాయి చరణ్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ మే 09 ఘనపూర్ ప్రతినిధి**

ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & సింగిల్ విండో డైరెక్టర్ టీ.సాయి చరణ్ రెడ్డి.వివాహది శుభకార్యాలకు, వారి ఆహ్వానం మేరకు హాజరై, నూతన వదువరులకు అక్షింతలు వేసి,నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, పిల్లాపాపలతో కలిసిమెలిసి జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో.. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & సింగిల్ విండో డైరెక్టర్ టీ.సాయి చరణ్ రెడ్డి, మరియు ఖిల్లా ఘనపూర్ సింగల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి,ఖిల్లా ఘనపూర్ టౌన్ యూత్ అధ్యక్షులు లింగం స్వామి, ఆగారం ప్రకాష్, మరియు మునగల బాబు,మండల నాయకులు,కార్యకర్తలు, మరియు పెద్దల్లు పాల్గొన్నారు

# పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ మే 09 ఘనపూర్ ప్రతినిధి**

ఖిల్లా ఘనపూర్ మండలం లో, జరిగిన అజయ్ కుమార్ & నవ్య శ్రీ,వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిల్లా ఘనపూర్ మండలం, మానాజిపెట్ లో జరిగిన కురుమయ్య & ఉమ ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట,మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ళ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ సౌమ్య నాయక్,బాల్ రెడ్డి, బుచ్చి బాబు గౌడ్,ప్రతాప్,కేశవ రెడ్డి మాజీ ఎంపిటిసి నాగయ్య,సుకన్న,శివ కుమార్,ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి వేడుకలు





**ప్రజా స్వేచ్ఛ మే 09 శేరి లింగంపల్లి ప్రతినిధి( అశోక్ )**


శేరిలింగంపల్లి మసీద్ బండ, తెలంగాణ సాధనకోసం ప్రాణాలర్పించిన మన రాజకీయ గురువు, తెలంగాణ యోధుడు కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి సందర్భంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్మారక కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనాలు అర్పించారు. జీహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంపిణీ చేసి గౌరవించారు తెలంగాణ సాధనలో శంకర్ గౌడ్ త్యాగాలను స్మరించుకున్నారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన త్యాగాలు మన తరాల వారికి ప్రేరణ శేరిలింగంపల్లి అభివృద్ధికి అతను చేసిన కృషిని మరువలేము. ఈ రోజు మన కర్తవ్యం అతని స్వప్నాలను నిజం చేయడమే. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, కొండగల్ శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, డాక్టర్ రవికుమార్, స్వామినాథ్, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# హీరోయిన్ కాకపోతే త్రిష ఏం అయ్యుండేదో తెలుసా.. ?

## సినిమాల్లోకి ఎలా వచ్చిందంటే..

హీరోయిన్ త్రిష.. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ త్రిష. వరుసగా సినీయర్ హీరోలతో ఆఫర్స్ అందుకుంటూ ఇప్పుడు బిజీగా ఉంది. అలాగే ఇటీవలే విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాలతో హిట్స్ ఖాతాలో వేసుకుంది.నాలుగు పదుల వయసులోనూ వరుస చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. ప్రస్తుతం కమల్ హాసన్ థగ్ లైఫ్, చిరంజీవి విశ్వంభర చిత్రాల్లో నటిస్తుంది ఈ ముద్దుగుమ్మ.ఈ క్రమంలోనే త్రిషకు తీరని డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా ? అని అడగ్గా.. ప్రిన్సెస్ తరహా పాత్రలు చేయాలని ఉందని.. అలాగే లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేయాలని ఉందని చెప్పుకొచ్చింది.ఒకవేళ త్రిష హీరోయిన్ కాకపోయి ఉంటే ఏ రంగంలో ఉండేది ? అని అడగ్గా.. త్రిష మాట్లాడుతూ.. మంచి సైకాలజిస్ట్ అయ్యేదాన్ని అని తెలిపింది. యాక్టింగ్ కంటే ముందే సైకాలజిస్ట్ కావాలనుకుందట. అందుకు సంబంధించిన చదువులు కూడా పూర్తి చేసిందట.కానీ అదే సమయంలో అందాల పోటీల్లో పాల్గొనడం.. అక్కడ సక్సెస్ కావడంతో యాడ్స్ ఆఫర్స్ రావడం.. అప్పుడే సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడంతో లైఫ్ టర్నింగ్ తీసుకుందని తెలిపింది. నీ మనసు నాకు తెలుసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది.



# రౌడీ హీరో బర్త్ డే స్పెషల్..


## VD 14 ఫస్ట్ లుక్ రిలీజ్


టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు తన 36న పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. ఇక విజయ్ బర్త్‌డే కానుకగా ఆయన నటిస్తున్న సినిమాల్లో నుంచి అప్‌డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కింగ్‌డమ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల కాగా.. తాజాగా తన నెక్ట్ ప్రాజెక్ట్ వీడి14కి సంబంధించి బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది చిత్రయూనిట్. అయితే ఈ పోస్టర్‌లో విజయ్ ముఖాన్ని చూపించలేదు. ఒక దేవుడి విగ్రహం ముందు విజయ్ ధ్యానం చేస్తున్నట్లుగా ఉంది. కేవలం వీపు భాగాన్ని మాత్రమే చూపించారు. ఈ పోస్టర్‌లో విజయ్ కండల తిరిగిన శరీరంతో ఆకట్టుకుంటున్నాడు. దీంతో ఈ పోస్టర్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు.శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించబోతుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో 1854 – 1878 మధ్య కాలంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. దీంట్లో విజయ్ ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి. ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం.

# ట్రెడిషనల్ లుక్‌లో హెబా పటేల్..

## ఎంత బాగుందంటే?

అందాల బ్యూటీ టాలీవుడ్ యంగ్ హీరోయిన్ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన గ్లామర్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు మనసు దోచేస్తుంటుంది ఈ ముద్దుగుమ్మ. తన అందాలతో యూత్ ను మాయ చేస్తూ.. తాజాగా ఈ చిన్నది ఫొటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. మరి మీరు కూడా చూసేయండి.టాలీవుడ్ గ్లామర్ బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. అలా ఎలా అనే సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పె ట్టిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో తన గ్లామర్‌తో కుర్రాకుకు నిద్రలేకుండా చేసింది. అంతే కాకుండా యూత్ కలల రాణిగా మారిపోయింది ఈ బ్యూటీ. అంతలా తన అందంతో మాయచేసింది. ఇక ఈ మూవీ తర్వాత హెబ్బాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, ఎక్కడికి పోతావు చిన్నవాడా, ఈడో రకం, వాడో రకం, ఏంజిల్,24 కిస్సెస్, మిస్టర్ వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమాలు ఈ బ్యూ టీకి అంత హైప్ ఇవ్వలేకపో యాయి.తర్వా త నటించిన ఓదెల రైల్వేస్టేషన్ సినిమాతో మరోసారి తెలుగు అభిమానుల మనసు గెలుచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఇక ఎప్పుడూ సోష ల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజా తన ఇన్ స్టాలో లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో చీరలో తన నడుము అందాలను చూపిస్తూ..గ్లామర్ ట్రీట్ ఇచ్చింది హెబ్బా పటేల్. ప్రస్తుతం ఈ ఫొటోస్ సో షల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# కమల్‌హాసన్ థగ్‌లైఫ్

## ఈవెంట్ వాయిదా

మణిరత్నం దర్శకత్వంలో తమిళ అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం థగ్ లైఫ్. ఈ సినిమా ఆడియో ఈవెంట్ తాజాగా వాయిదా పడింది. దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమల్ హాసన్ స్వయంగా తెలిపారు. భారతదేశ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు, దేశంలో హై అలర్ట్ కొనసాగుతున్న కారణంగా 'తగ్ లైఫ్' ఆడియో విడుదల వేడుకను వాయిదా వేస్తున్నట్లు కమల్ హాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమం మే 16న నిర్వహించాలని అనుకున్నారు.భారత దేశ సరిహద్దుల్లోని పరిస్థితులు, ప్రస్తుతం నెలకొన్న హై అలర్ట్ దృష్ట్యా, మే 16న నిర్వహించాలనుకున్న థగ్ లైఫ్ ఆడియో వేడుకను వాయిదా వేయాలని నిర్ణయించాం. మన సైనికులు తమ ప్రాణాలను అడ్డుపెట్టి మాతృభూమిని కాపాడుతున్న ఈ సమయంలో వేడుకలు చేసుకోవడం కరెక్ట్‌గా ఉండదని నేను భావిస్తున్నాను. పరిస్థితులు చక్కబడిన తర్వాత కొత్త తేదీని ప్రకటిస్తాం. ఈ సమయంలో మా ఆలోచనలన్నీ దేశాన్ని కాపాడుతున్న మన ధైర్యవంతులైన సైనికుల గురించే. పౌరులుగా మనం సంయమనం పాటించాలి, సంఘీభావం తెలపాలి. వేడుకలకు బదులు ఆలోచించాల్సిన సమయం ఇది" అని కమల్ హాసన్ పేర్కొన్నారు. థగ్ లైఫ్ చిత్రం జూన్ 5, 2025న విడుదల కానుంది. ఇందులో కమల్ హాసన్‌తో పాటు శింబు, త్రిష, జోజు జార్జ్, అశోక్ సెల్వన్ మరియు అభిరామి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

# జాక్వెలిన్‌తో కలిసి చిందులేసిన శిఖర్ ధావన్..

## వైరలవుతోన్న ఆల్బమ్

టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తాజాగా బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌తో కలిసి ఒక ప్రత్యేక మ్యూజిక్ వీడియోలో సందడి చేశారు. వీరిద్దరూ కలిసి నటించిన 'బెసోస్' అనే ఆల్బమ్ మే 8, 2025న విడుదల కాగా.. ఈ వీడియోలో ధావన్ ఇదివరకు చూడని సరికొత్త లుక్‌లో కనిపించారు. ఈ పాట ఒక ఉత్సాహభరితమైన, ఎనర్జిటిక్ మెలోడీతో ఉంది.. ఇందులో శిఖర్ ధావన్ మరియు జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కలిసి డ్యాన్స్ చేశారు. ఈ వీడియో ద్వారా ధావన్‌లోని మరో కోణాన్ని అభిమానులు ఆస్వాదిస్తున్నారు. గతంలో ధావన్ 'డబుల్ ఎక్స్‌ఎల్' సినిమాలో అతిథి పాత్రలో కనిపించినప్పటికీ, 'బెసోస్' మ్యూజిక్ వీడియోలో పూర్తి స్థాయిలో నటించడం ఇదే మొదటిసారి.ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్, అంతర్జాతీయ కళాకారుడు కార్ల్ వైన్ కలిసి ఈ పాటను పాడగా.. రాజత్ నాగ్పాల్, ఫ్రీబోట్, కార్ల్ వైన్ కలిసి ఈ పాటకు సంగీతం అందించారు. పీయూష్, షాజియా ఈ వీడియోకు దర్శకత్వం వహించారు.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492